‘సోషల్’ బానిసలుగా విద్యార్థులు

ముదిరిపోయిన సెల్‌ఫోన్ వ్యసనం

82% మంది సోషల్ మీడియాకే అంకితం • 34% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్లు

విద్యకు వినియోగించేవారు తక్కువే • ఏఎస్ఈఆర్ నివేదికలో చేదు నిజాలు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వ్యసనం ముదిరిపోయింది. వారిలో చాలా మంది సోషల్ మీడియా మోజులో చిక్కుకుపోయారు. 14-16 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఏకంగా 82% మంది తమ స్మార్ట్‌ఫోన్లను సోషల్ మీడియా కోసమే ఉపయోగిస్తున్నారు. వయసులవారీగా చూస్తే.. 14 ఏండ్ల వయస్సుల్లో 79% మంది, 15 ఏండ్ల వయస్కుల్లో 82.2% మంది, 16 ఏండ్ల వయస్కుల్లో 82.5% మంది సోషల్ మీడియాలో మునిగిపోతున్నట్టు వార్షిక విద్యాస్థాయి నివేదిక (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) వెల్లడించింది. 14-16 ఏండ్ల వయస్కులు విద్యకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు స్మార్ట్‌ఫోన్లను అంతంత మాత్రంగానే ఉపయోగిస్తున్నట్టు ఈ నివేదిక తేల్చింది.

బాలురే స్మార్ట్

- బాలికలతో పోల్చితే బాలురే అధికంగా స్మార్ట్‌ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నట్టు ఏఎస్ఈఆర్ వెల్లడించింది.
- రాష్ట్రంలోని 96% మంది విద్యార్థుల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. 97% మంది బాలురు, 94%మంది బాలికల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నట్టు తేలింది.
- సామాజిక మాధ్యమాల నుంచి రక్షణ పొందే విషయమై విద్యార్థులకు అవగాహన బాగానే ఉన్నది. ఖాతాను బ్లాక్ చేయడంపై 67.2% మంది, పాస్‌వర్డ్ మార్చడం 62% మంది, ప్రొఫైల్‌ను గోప్యంగా ఉంచుకోవడంపై 60.8% మంది విద్యార్థులు అవగాహన కలిగి ఉన్నారు.
- చదువు కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్న విద్యార్థులు 61.1% మందే. బాలురలో 60.7%, బాలికల్లో 61.5% మంది చదువుల కోసం స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నారు.
- విద్యార్థుల్లో 34.3% మందికి సొంత స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. బాలురలో 39% మంది, బాలికల్లో 29% మంది సొంత స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- వయసులవారీగా చూస్తే.. 16 వయస్కుల్లో 46.3%, 15 ఏండ్ల వయస్కుల్లో 29%, 14 ఏండ్ల వయస్కుల్లో 31.11% మంది స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- విద్యార్థుల్లో 88.6% మంది యాట్యూబ్‌లో వీడియోలను వీక్షించేందుకు, 89% మంది అలారమ్ కోసం, 84.4% మంది సమాచార సేకరణ కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్నట్టు చెప్పారు.

మంచినీటి బావిలో వేడినీళ్లు

దండేపల్లి, జనవరి 29 : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాదాపూర్‌లో ఆవునూరి మధుకర్‌కు సంబంధించిన మంచినీటి బావిలో నీళ్లు పొగలు కక్కుతున్నాయి. చుట్టుపక్కల బావులలో చల్లగా ఉంటున్నప్పటికీ ఈ బావిలో వేడి నీళ్లు రావడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐదారు రోజులుగా ఇలాగే రావడంతో బావికి ఉన్న విద్యుత్ మోటర్‌తో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగించారు. అయినప్పటికీ పొగలు కక్కుతూ వేడినీరు వస్తున్నది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ అస్మితను వివరణ కోరగా ఆ నీటి శాంపిల్స్ మంచిర్యాల కార్యాలయానికి పంపినట్టు తెలిపారు.

‘కగార్’ను తక్షణమే నిలిపివేయాలి

- ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- న్యాయస్థానాలు సుమోటోగా విచారణ చేయాలి
- ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే
- కగార్‌పై నిర్వహించిన సదస్సులో మేధావులు, వక్తలు

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కూనంనేని, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్ సీపీఐ నాయకురాలు పశ్యపద్మ తదితరులు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ ప్రాంతంలో కొనసాగిస్తున్న ‘ఆపరేషన్ కగార్’ను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వామపక్ష నాయకులతోపాటు పలువురు మేధావులు డిమాండ్ చేశారు. అక్కడ జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ‘నక్సల్స్ పట్ల కేంద్రప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం.. ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం’ అనే అంశంపై సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే నాగేశ్వర్, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్, వామపక్షాల నాయకులు డీజీ నరసింహారావు, చలపతిరావు, మురహరి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. దేశంలో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయని.. మాట్లాడినా, ప్రశ్నించినా అణచివేస్తున్నారని, నిర్బంధ వాతావరణం నెలకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. బస్తర్ ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తామని, అడ్డొస్తే చెట్లతోపాటు మనుషులను కూడా తొలగిస్తామని ఛత్తీస్‌గఢ్ సీఎం మాట్లాడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాజ్యం చట్ట బద్ధమైన హద్దులు దాటి బలప్రయోగ శక్తి వంద రెట్లు పెరిగిందని తెలిపారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. మావోయిస్టుల తరపున గొంతును వినిపిస్తామని స్పష్టం చేశారు. నక్సల్స్ పేరుతో ప్రజలను, ప్రశ్నించే వారిని చంపితే ఉరుకోబోమని హెచ్చరించారు. మావోయిస్టులు ప్రజల కోసం అడవిలో పనిచేస్తుంటే.. అమిత్ షా మాత్రం పెట్టుబడిదారుల కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజలనే చంపిస్తున్నారని ఆరోపించారు. 2026 మార్చి నాటికి దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అమిత్ షా చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విప్లవ కళాకారులు, సమాజాన్ని ప్రశ్నించే ప్రతిఒక్కరూ కమ్యూనిస్టులేనని శ్రీశ్రీ, దాశరథి లాంటివారు చెప్పారని గుర్తుచేశారు.

నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే హత్య

సూర్యాపేట, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : సూర్యాపేటలో కలకలం రేపిన కులోన్మాద హత్యలో విస్తుగొలిపే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే మనుమండ్లు ప్రేమ పెండ్లి చేసుకున్న సోదరి భర్త కృష్ణను అతి కిరాతకంగా హత్య చేసినట్టు తేలింది. ఆ తరువాత కారులో శవాన్ని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి చూపించి ఆమె కండ్లల్లో ఆనందం చూసినట్టు నిందితులు చెప్పడం విస్మయానికి గురిచేస్తున్నది. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్ల కొండ కృష్ణ(32) అదే పట్టణంలోని పిల్లలమర్రికి చెందిన భార్గవి ప్రేమించుకున్నారు. కృష్ణది ఎస్సీ సామాజిక వర్గం కాగా, భార్గవి బీసీ. వీరి పెండ్లికి భార్గవి కుటుంబం ఒప్పుకోలేదు. ఆరు నెలల క్రితం వీరిద్దరు పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. దీంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణపై పగ పెంచుకున్నారు. ప్రధానంగా భార్గవి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ తన మనుమరాలు వద్దన్నా పెండ్లి చేసుకోవడంతో తరచూ మనుమండ్లను ఎగతాళి చేస్తూ మాట్లాడేది. వాడిని చంపితేనే మీరు సరైన మగాళ్లురా అంటూ వారిని ఉసి గొలిపేది. దీంతో భార్గవి సోదరులు కోట్ల నవీన్, వంశీ మరింత పగ పెంచుకొని కృష్ణను అంతమొందించాలని పథకం పన్నారు. స్నేహితుడైన బైరు మహేశ్ సహాయం తీసుకున్నారు. ఈ నెల 26న సాయంత్రం కృష్ణ తన స్కూటీపై మహేశ్ ఇంటికి రాగా ఇద్దరు కలిసి పిల్లలమర్రి శివారుకు వెళ్లి మందు తాగారు. మహేశ్ మద్యం తాగగా.. కృష్ణ కూల్‌డ్రింక్ మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది. కొద్దిసేపటి తరువాత మహేశ్ పక్కకు వెళ్లి నవీన్, వంశీకి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఇంటికి వెళ్దామని కృష్ణ స్కూటీ తీస్తుండగా మహేశ్ వెనుక కూర్చొని కృష్ణ గొంతుకు అడ్డంగా చేయి వేసి గట్టిగా నొక్కుతుండగా నవీన్, వంశీ పరుగెత్తుకొని వచ్చి రాళ్లతో కొట్టి హత్య చేశారు. హత్యానంతరం నవీన్ తన కారు డిక్కీలో కృష్ణ శవాన్ని ఉంచాడు. పాత సూర్యాపేటలో బంధువుల ఇంట్లో ఫంక్షన్‌లో ఉన్న వాళ్ల నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి శవాన్ని చూపించారు.

12,500 లంచం తీసుకుంటూ..

ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై

వినాయక్‌నగర్, జనవరి 29: నిజామాబాద్ మండలం బోర్గాం(పీ) వద్ద ఉన్న కార్ బజార్ నిర్వాహకుడికి స్వామి చిరంజీవి అనే వ్యక్తికి కారును విక్రయించాడు. చిరంజీవి లోన్ డబ్బులు చెల్లించకపోవడంతో మొదటి యజమాని రాజేశ్‌కు నోటీసులు వచ్చాయి. దీంతో అతడు లింగంపేట ఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఎస్సై కార్‌బజార్ నిర్వాహకుడికి ఫోన్ చేసి కేసు నమోదుకాకుండా ఉండడానికి 30 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతడు 12,500 ఇస్తానంటూ ఒప్పందం కుదుర్చుకొని, ఏసీబీని ఆశ్రయించారు. స్వామి ఎస్సైకి 12,500 ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సహోద్యోగి నుంచి 15 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన పశు వైద్యాధికారి

ఉట్నూర్ రూరల్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉద్యానాయక్ తండా పశు వైద్యాధికారి రాథోడ్ రమేశ్ బుధవారం 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యానాయక్‌తండా పశువైద్య కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ జుగునాక మాధవ్‌రావు 6 నెలల క్రితం నార్నూర్‌కు బదిలీపై వెళ్లాడు. తనకు రావాల్సిన రెండు నెలల వేతనం మంజూరు చేయించాలని పశువైద్యాధికారికి విన్నవించగా లంచం డిమాండ్ చేశాడు. 15 వేలకు ఒప్పందం కుదిరింది. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రమేశ్ 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 29 : ఎర్రవల్లి ఎంపీడీవో నూతన కార్యాలయాన్ని బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

గద్వాల అర్బన్, జనవరి 29 : విద్యార్థులు ఈ దశలో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ సొంతం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి గంట కవితాదేవి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకి జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉన్నారు.

పిల్లలు వాహనాలు నడపొద్దు

మానవపాడు, జనవరి 29: 18 ఏండ్ల లోపు పిల్లలు వాహనాలు నడపొద్దని ఎంవీఐ సాయిశృతి విద్యార్థులకు సూచించారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాన కల్పించారు.

బాండెడ్ లేబర్ @ కృష్ణాతీరం

- శ్రమదోపిడీకి గురవుతున్న కార్మికులు
- రాజకీయ నాయకుల అండదండలో రెచ్చిపోతున్న అలివి వలల మాఫీయా
- పట్టించుకోని కార్మిక, రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారులు
- వెట్టిలో మగ్గిపోతున్న వలస కూలీలు

కృష్ణానదిలో అలవి వలలను లాగుతున్న బాండెడ్ లేబర్

కొల్లాపూర్, జనవరి 29 : కొల్లాపూర్ సమీపంలోని కృష్ణానది పరీవాహకంలో మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా సాగుతున్నది. ప్రభుత్వం నిషేధించిన అలవి వలలతో వలస కార్మికుల నుంచి శ్రమ దోపిడీ జరుగుతున్నది. ఏన్నోసార్లు అలవి వలలపై ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు ఉదాసీనతగా ఉండడంతో ప్రభుత్వం నిషేధించిన వెట్టిచాకిరీని సైతం కొల్లాపూర్ కృష్ణాతీరంలో అమలు చేస్తున్నారు. సోమవారం మల్లేశ్వరం గ్రామ సమీపంలో కృష్ణానది సమీపంలో పనిచేస్తున్న కార్మికులను స్వచ్ఛంద సంస్థల ఫిర్యాదుతో వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేశారు. ఒకరకంగా చెప్పాలంటే కృష్ణానది తీరంలో అలివివలల మాఫీయా సమాన ప్రభుత్వ వ్యవస్థను నడిపిస్తోందని చెప్పవచ్చు. కృష్ణాతీరంలో అలవి వలలతో జల్లడ పడుతున్న పీషరీస్, పోలీస్, రెవెన్యూ, కార్మిక శాఖలకు పర్సెంటేజీలు అందుతుండడంతో పాటు రాజకీయ ఒత్తిడి ఉండడంతో అలవి వలల మాఫీయా రాజ్యం నడుతుస్తున్నదని సంప్రదాయ మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. నిషేధిత అలవి వలలతో మత్స్య సంపదను కొల్లగొడుతున్న మాఫీయాపై తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి, పెంట్లవెల్లి, కొల్లాపూర్ మండలాల పరిధిలోని కృష్ణానది తీరం వెంట వందకుపైగా అలవి వలల అడ్డాలు ఉన్నాయి. ఒక్కొక్క అలవి అడ్డా వద్ద కనీసం 20నుంచి 50మంది కార్మికులు ఉంటారు. ఈ కార్మికుల గుర్తింపు సమాచారం కూడా సంబంధిత కార్మిక శాఖ అధికారుల వద్ద ఉండదు. ఎందుకంటే లేబర్ శాఖ అధికారుల పర్యవేక్షణ ఏమాత్రం ఉండదు.

శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు

బ్రీటీష్, నిజాం కాలంలో దేశ్‌ముఖ్‌లు, దేశ్ పాండేలు, జాగిర్దార్లు తిండి పెట్టి పనులు చేయించుకునే వారు. కాలం మారినా కృష్ణానది తీరం వద్ద ప్రస్తుత పరిస్థితి అలాగే ఉన్నది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన అలవి వలల యాజమానులకు తోడు కొల్లాపూర్, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాలకు చెందిన రాజకీయ నాయకులు అండదండలు దండిగా ఉండడంతో కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారు. కాలకృత్యాలు, భోజన సమయం మినహా నదిలో దిగి వలలను వేయడంతోనే వారి దినచర్య ముగుస్తుంది. అయితే కొంతమంది పనిఒత్తిడి తట్టుకోలేక పారిపోయే కార్మికులను పట్టుకొని విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటనలు అనేకంగా ఉన్నాయి. కొద్దినెలల కిందట అలవి వలల యాజమానుల బాధలు భరించలేక ఇద్దరు కార్మికులు పుట్టిలో పారిపోయేందుకు ప్రయత్నం చేసి కొల్లాపూర్ మండలం సోమశిల వద్ద కృష్ణానదిలో ఒకరు చనిపోయి మరొకరు కొన ఊపిరితో బయటపడ్డారు. తక్కువ కూలి ఇచ్చి 24 గంటలు పని చేయించుకుంటున్న అలవి వలల యాజమానులపై కేసులను నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నాలాంటి వారు వందల్లో ఉన్నారు..

ఇల్లు గడవడం కష్టం కావడంతో కృష్ణానదిలో మూడు గంటల పాటు చేపలను పడితే నెలకు రూ.15వేలు ఇస్తారు.. మూడు పూటలా భోజనం పెడతారని ఓ వ్యక్తి చెప్పడంతో రెండు నెలల కిందట వెళ్లాను. కానీ అక్కడి వెళ్లిన తర్వాత రోజుకు రెండు పూటలు మాత్రమే భోజనం పెట్టి 24 గంటలు పని చేయించారు. పనిఒత్తిడి తట్టుకోలేక పారిపోయేందుకు ప్రయత్నం చేస్తే నాపై దాడి చేశారు. సెల్‌ఫోన్ కూడా లాక్కున్నారు. నాలాంటి వారు వందల సంఖ్యలో కృష్ణానదిలో అవస్థలు పడుతున్నారు. కొంతమంది మాటలు రాని వారు కూడా ఉన్నారు. **– మహేశ్, బాండెడ్ లేబర్, మహబూబ్‌నగర్ న్యూమోతినగర్**

శాఖల మధ్య సమన్వయం లేదు..

కృష్ణానదిలో నిషేధిత అలవి వలలతో చేపలు పట్టేందకు అక్కడి దళారులు అమయాకులు, దళితులు, చెంచులకు తిండిపెట్టి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చింది. దీనిపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశాం. బాండెడ్ లేబర్ వ్యవస్థపై రెవెన్యూ, లేబర్, పోలీస్‌శాఖల మధ్య సమన్వయం లేదు. లేబర్ క్యాంప్‌లపై సంబంధిత అధికారుల పర్యవేక్ష కూడా లేదు. బాండెడ్ లేబర్‌పై విజిలెన్స్ కమిటీలు వేయాలి. జిల్లా స్థాయిలో బాండెడ్ లేబర్ వ్యవస్థపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. **– విజయ్‌రాజ్, హైదరాబాద్, పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ జస్టిస్ నాయకుడు**

‘పేట’ ఎమ్మెల్యే సంతకం ఫోర్జరీ

నారాయణపేట, జనవరి 29 : వాచ్‌మెన్‌గా ఓ వ్యక్తిని నియమించేందుకు ఎమ్మెల్యే సంతకాన్ని ఫోర్జరీ చేసి పోలీసులకు అడ్డంగా దొరికిన ఘటన నారాయణపేట జిల్లా మరికల్ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో బుధవారం చోటుచేసుకున్నది. నారాయణపేట మండలం కోటకొండ మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మరికల్‌లో నిర్వహిస్తున్నారు. ఇక్కడ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి వయస్సు పైబడడంతో ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఓ మహిళ తనకు బంధువైన మక్తల్ గురుకులంలో పనిచేసే ఉద్యోగి సాయంతో పోస్టు ఇప్పించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం డబ్బులు మాట్లాడుకొని హెడ్ ఆఫీస్ నుంచి సిఫారసు తీసుకురాగా ఇందుకు ప్రిన్సిపాల్ అభ్యంతరం చెప్పారు. దీంతో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసి ప్రిన్సిపాల్‌కు ఇచ్చేందుకు వెళ్లగా వరుస సెలవులతో అందుబాటులో ఉండలేదు. ఈ తతంగమంతా ప్రస్తుతం పనిచేస్తున్న వాచ్‌మెన్‌కు తెలియడంతో తన కుమారుడి సహాయంతో ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాడు. కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే సంతకంతో లెటర్ ఇవ్వలేదన్న విషయాన్ని పోలీసులకు తెలిపారు.

నిందితులకు రిమాండ్

వాచ్‌మెన్ పోస్టు కోసం ఎమ్మెల్యే సంతకం ఫోర్జరీ చేసిన సంఘటనలో ఐదుగురిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ శివశంకర్ వెల్లడించారు. నర్వ మండలం పెద్దకడుమూరుకు చెందిన శైలేశ్ 2017-2024 వరకు బీసీ గురుకుల పాఠశాలలో అతిథి హిందీ అధ్యాపకుడిగా పనిచేశాడు. ఆ సమయంలో గురుకులాల అధికారులతో సాన్నిహిత్యం ఏర్పడింది. దీన్ని ఆసరాగా చేసుకున్న అతడు గురుకులాల్లో సీట్లు ఇప్పిస్తానని, ఉద్యోగాలు ఇప్పిస్తానని అనేక మందిని నమ్మించాడు. ఈ క్రమంలో మరికల్‌లో ఉన్న కోటకొండ బీసీ గురుకుల పాఠశాలలో వాచ్‌మెన్ పోస్టు కోసం పైరవీ చేస్తానని, స్వీపర్‌గా పనిచేస్తున్న వరుసకు మరదలు జ్యోతికి, అప్పటికే వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సత్యమ్మకు తెలిపాడు. దీంతో పైరవీ కోసం జ్యోతి, సత్యమ్మలు శైలేశ్‌ను సంప్రదించారు. ఎమ్మెల్యేకు సంబంధించిన నకిలీ రికమండేషన్ లెటర్ తీసుకువస్తానని, ఎమ్మెల్యే సంతకం కూడా ఫోర్జరీ చేస్తానని చెప్పడంతో ఇరువురు ఒప్పుకున్నారు. ఇందుకోసం రూ.లక్ష డిమాండ్ చేయగా.. సత్యమ్మ తెలిసిన వారి నుంచి తెచ్చి ఇవ్వగా.. జ్యోతి రూ.15 వేలు తన వద్దే ఉంచుకొని మిగతా రూ. 85 వేలు శైలేశ్‌కు ఇచ్చింది. తర్వాత అతడు నారాయణపేటలో అరుణ్‌కు రూ.5 వేలు ఇచ్చి అతడి జిరాక్స్ సెంటర్‌లో ఎమ్మెల్యే లెటర్‌ను ఎడిట్ చేసి జిరాక్స్‌పై ఎమ్మెల్యే సంతకాన్ని ఫోర్జరీ చేశాడు. ఆ లెటర్‌ను హైదరాబాద్‌లోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో అందించి అక్కడి నుంచి మరికల్‌లోని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌కు అందేలా చేశాడు. లెటర్ విషయాన్ని ప్రిన్సిపల్ ఎమ్మెల్యే కార్యాలయానికి తెలిపారు. ఆ లెటర్ నకిలీగా గుర్తించిన ఎమ్మెల్యే పీఏస్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. విచారణ చేపట్టి నిందితులు శైలేశ్, జ్యోతి, సత్తెమ్మ, రాందాస్, అరుణ్‌ను అరెస్టు చేసి రిమాండ్ చేశారు.

జిన్నారంలో చిరుత సంచారం..!

- రెండు గొర్రెలు, 20 కోళ్లపై దాడి

మరికల్, జనవరి 29 : మరికల్ మండలంలోని జిన్నారం శివారులో బుధవారం తెల్లవారుజామున చిరుతపులిని చూసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఉదయం జిన్నారంలో శేఖర్‌కు చెందిన 20 కోళ్లు మృత్యువాత పడ్డాయి. అలాగే పూసల్‌పాడు చెందిన సాయికి సంబంధించిన రెండు గొర్రెలపై చిరుత దాడి చేసి చంపేశాయి. చిరుత సంచరిస్తున్న విషయాన్ని బుధవారం గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు తెలుపడంతో నారాయణపేట జిల్లా డిప్యూటీ రేంజర్ పద్మారావు, బీట్ అధికారి మల్లేశ్ గ్రామానికి వచ్చి చిరుత జాడలను గుర్తించారు. పూర్తి స్థాయిలో అడుగు జాడలు కనిపించకపోవడంతో ప్రత్యక్ష సాక్షులను వారు విచారించారు. హైనా(మేకం), లేదా అడవి పిల్లి కూడా చిరుత లాగే ఉంటుందని వారు వెల్లడించారు. జిన్నారం వైపు అడవులు, గుట్టలు లేవని ఈ ప్రాంతంలో చిరుత వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. అయినప్పటికీ నిఘాను పెడతామని, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.
PJB00075
టెండరు నోటీసు నెం. 03_DRM_W_HYB_25 తేదీ: 25/01/2025
దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 17-02-2025న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.
టెండర్ నెం. 03_DRM_W_HYB_25, పని పేరు: 1) SC-MUE: TRR(P)-14.20 Km. 2) SC-MUE: TBR-BCM-19.70 Kmతో డీప్ స్క్రీనింగ్. 3) SC-MUE: జియో టెక్స్‌టైల్ మరియు జియో గ్రిడ్‌తో సహా BCM డీప్ స్క్రీనింగ్-2.60 Km. 4) SC-MED సెక్షన్: TWSతో 39 పాయింట్స్ మరియు క్రాసింగ్స్ TTRR. సుమారు విలువ: రూ. 1,81,31,352, బయానా: రూ. 2,40,700.
తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.inను దర్శించండి.
డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్.
A0106
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

SUPER HIT... నేడే చూడండి

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
INOX పత్తనెక్లిఫ్ మాల్ - కవాడిగూడ 4.00PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM
Cinepolis సుధ - శాలిబండ 2.10PM
Cinepolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 2.40PM
Cinepolis ఎఎంబి - గచ్చిబౌలి 1.05